నోముల ఆశయ సాధనకు కృషి చేయాలి

● ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్

నిడమనూరు, నవంబర్ 1: దివంగత మాజీ ఎమ్మెల్యే నోముల నర్సింహ్మయ్య ఆశయ సాధనకు కృషి చేయాలని ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ అన్నారు. శుక్రవారం నర్సింహ్మయ్య మూడో వర్ధంతి సందర్భంగా వేంపాడు స్టేజీ వద్ద నోముల నర్సింహ్మయ్య విగ్రహానికి కుటుంబ సభ్యులు, పార్టీ శ్రేణులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా క్షేమమే లక్ష్యంగా నిరంతరం శ్రమించిన నర్సింహ్మయ్య ఆదర్శప్రాయుడన్నారు. నివాళులర్పించిన వారిలో నర్సింహ్మయ్య సతీమణి నోముల లక్ష్మి, కుటుంబ సభ్యులు సాదం సంపత్ కుమార్, నోముల ఝాన్సీ, సాయల రవి, ట్రైకార్ చైర్మన్ రాంచందర్‌నాయక్, మాజీ ఆప్కాబ్ చైర్మన్ విజయేందర్ రెడ్డి, ఎంపీపీ బొల్లం జయమ్మ, నిడమనూరు మార్కెట్ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు తాటి సత్యపాల్, నాగయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ జానయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ మెరుగు రామలింగయ్య, నాయకులు గుం డెబోయిన కోటేష్ యాదవ్, కట్టెబోయిన గోవర్ధన్ యాదవ్, బైరెడ్డి సత్యనారాయణ రెడ్డి, అల్వాల కళావతి, మాద ధనలక్ష్మి, మేరెడ్డి వెంకటరమణ, బొమ్మిశెట్టి ఆంజనేయులు తదితరులున్నారు.

మళ్లీ వచ్చేది మన ప్రభుత్వమే..

హాలియా: రాష్ట్రంలో మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఎమ్మెల్యే నోముల భగత్ ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమని తెలిపారు. 2018 ఎన్నికల్లో కూడా ఎగ్జిట్ పోల్స్ అన్ని కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని చెప్పారు. కానీ ఈవీఎంలు విప్పి చూసిన తరువాత రాష్ట్రంలో ప్రజలు ఏకపక్షంగా బీఆర్ఎస్‌కే పట్టం కట్టారని గుర్తుచేశారు. కొన్ని మీడియా, సోషల్ మీడియాలో వస్తున్న ఎగ్జిట్ పోల్స్ రిజల్ట్‌ను చూసి బీఆర్ఎస్ శ్రేణులు అధైర్యపడొద్దని సూచించారు. ప్రజలు బీఆర్ఎస్ వెంటే ఉన్నారని పేర్కొన్నారు. మూడు మాసాలుగా బీఆర్ఎస్ గెలుపు కోసం తన వెంట నడిచిన నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

వేంపాడు స్టేజీ వద్ద నోముల నర్సింహ్మయ్య విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్, పక్కన ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

దేవరకొండలో 25 వేల మెజార్టీతో గెలుస్తాం

● ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

దేవరకొండ, డిసెంబర్ 1: దేవరకొండలో బీఆర్ఎస్ పార్టీ 25వేల మెజార్టీతో గెలుస్తుందని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం ఎమ్మెల్యే నివాసరంలో ఆయన మీడియాతో మాట్లాడారు. పనికి మాలిన ఎగ్జిట్ పోల్స్‌తో సంబంధం లేదని అన్నారు. మూడో సారి కేసీఆర్ సీఎం కాబోతున్నారని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్‌కి ప్రజలు అండగా ఉన్నారని తెలిపారు. ప్రభుత్వంపై నమ్మకం ఉంచి కారు గుర్తుకు ఓటేసిన ప్రజలకు, నాయకులకు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్ రాష్ట్రనాయకులు హన్మంత్ వెంకటేశ్‌గౌడ్, ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు టీవీఎన్ రెడ్డి, రమావత్ దస్రూనాయక్, లోకసాని తిరుపతయ్య, రాజీనేని వెంకటేశ్వర్‌రావు, దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, ముత్యాల సర్వయ్య, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్ గౌడ్, మారుపాకుల సురేష్‌గౌడ్, నీల రవికుమార్, బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, ఉజ్జిని విద్యాసాగర్‌రావు, వల్లా ప్రవీణ్‌రెడ్డి, వల్లపురెడ్డి ఉన్నారు.

కోరుట్ల ఘటన కాంగ్రెస్ పార్టీ దౌర్జన్యానికి నిదర్శనం

చందంపేట మండలంలోని కోరుట్లలో బీఆర్ఎస్ నాయకులపై దాడి సంఘటన కాంగ్రెస్ పార్టీ నాయకుల దౌర్జ్యానికి నిదర్శనమని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. ఇలాంటి నీచమైన సంస్కృతిని కాంగ్రెస్ పార్టీ అప్పుడే ప్రారంభించందని చెప్పారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే బీఆర్ఎస్ నాయకులు తిరుగబడుతారని హెచ్చరించారు. ముత్యాల సర్వయ్య, గోవింద్‌యాదవ్, బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్ ఉన్నారు.

నాగార్జునసాగర్‌లో 85.79 శాతం పోలింగ్

నిడుమనూరు: గుంటిపల్లిలో ఓటేసేందుకు బారులు దీరిన ఓటర్లు (ఫైల్)

● 2018 కంటే 0.86 శాతం తగ్గిన ఓటింగ్

హాలియా, డిసెంబర్ 1: నాగార్జున సాగర్ నియోజకవర్గంలో 85.79 శాతం పోలింగ్ నమోదైంది. నియోజకవర్గంలో 2, 33, 412 మంది ఓటర్లు ఉన్నారు. ఎన్నికల కమిషన్ 234 ప్రాంతాల్లో 299 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఇందులో 2, 00, 235 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 2018 శాసన సభ ఎన్నికలతో పోల్చితే ఈ ఎన్నికల్లో స్వల్పంగా 0.86 శాతం ఓటింగ్ తగ్గింది.

బంటువారిగూడెంలో అత్యధికంగా 97.09 శాతం

నిడమనూరు మండలం బంటువారిగూడెంలో 197 బూత్‌లో అత్యధిక ఓటింగ్ నమోదైంది. ఈ బూత్‌లో 516మంది ఓటర్లు ఉన్నారు. అందులో 256 మంది పురుషులు, 260 మంది మహిళలున్నారు. మొత్తం 501మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. బంటువారిగూడెంలో అత్యధికంగా 97.09శాతం పోలింగ్ నమోదైంది.

నందికొండ మున్సిపాలిటీలో అత్యల్పంగా 42.47 శాతం

నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని పైలాన్ కాలనీలో 107వ బూత్‌లో అత్యల్పంగా 42.47 శాతం పోలింగ్ నమోదైంది. ఇక్కడ 897 మంది ఓటర్లు ఉన్నారు. అందులో 293 మంది మహిళలు కాగా, 604 మంది పురుషులు. మొత్తం 381 మంది మాత్రమే తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

మండలాల వారీగా పోలింగ్ వివరాలు

మండలాలు	పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం ఓటర్లు	మహిళలు	పురుషులు	ఇతరులు	మొత్తం ఓటర్లు	శాతం
గుర్రంపోడు	18690	19102	2	37794	6810	16780	1	33591	88.88
పెద్దవూర	22676	23671	7	46354	18252	18445	5	36702	79.18
తిరుమలగిరి సాగర్	16981	17092	2	34075	15165	14748	1	29914	87.79
అనుముల	17592	18370	3	35965	15133	15597	3	30733	85.45
నిడమనూరు	17362	18272	2	35636	15298	15757	0	31055	87.15
మాడ్గులపల్లి	3761	3870	0	7631	3520	3561	0	7081	92.79
త్రిపురారం	17690	18263	4	35957	15379	15777	3	31159	86.66
మొత్తం	114752	118640	20	233412	99557	100665	13	200235	85.79

ఎన్నికలకు సహకరించిన వారికి కృతజ్ఞతలు

● బీఆర్ఎస్ నాయకులు

త్రిపురారం, డిసెంబర్ 1: అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌లో గురువారం ఓటు హక్కును వినియోగించుకున్న ప్రజలందరికీ బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు బహునూతల నరేందర్, త్రిపురారం సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఒక్కరూ క్యూలైన్లలో వేచి తమ అమూల్యమైన ఓటేసినందుకు వారు ధన్యవాదాలు చెప్పారు.

రెండు మండలాల ప్రజలకు..

గురువారం జరిగిన అసెంబ్లీ పోలింగ్‌లో ఓటు హక్కు వినియోగించుకున్న ఓటర్లందరికీ నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. నిడమనూరు, త్రిపురారం మండలాల ఓటర్లకు పేరుపేరునా కృతజ్ఞతలు చెప్పారు.

ఓటేయడానికి వచ్చిన ఓటర్లకు..

తిరుమలగిరి(సాగర్): ఎన్నికలకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు నాగయ్య ధన్యవాదాలు తెలిపారు. మండలంలో వివిధ ప్రాంతాల నుంచి ఓటు వేయడానికి వచ్చిన ఓటర్లకు, ఎన్నికల విధులకు సహకరించిన అధికారులకు ఆయన కృతజ్ఞతలు చెప్పారు.

అన్నప్రసాదాన్ని స్వీకరిస్తున్న మాలధారులు

సాయిబాబా ఆశ్రమంలో అన్నదానం

త్రిపురారం, డిసెంబర్ 1: మండల కేంద్రంలోని సాయిబాబా ఆశ్రమంలో మాలధారులకు శుక్రవారం మాసారపు రామకృష్ణ దంపతులు అన్నదానం ఏర్పాటుచేశారు. ఎవరైన భక్తులు మాలధారులకు అన్నదానం చేయాలంటే ఆశ్రమంలో సంప్రదించాలని సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి, రాంబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుల్లారావు, శ్యాం సుందర్‌రెడ్డి, జంగిలి శ్రీనివాస్, ఎల్లయ్య, చింతకాయల యాదయ్య, మాలధారులు తదితరులు పాల్గొన్నారు.



తిరుమలగిరి జడ్పీహెచ్ఎస్‌కు ప్రింటర్ బహూకరిస్తున్న పూర్వ విద్యార్థులు

పాఠశాలకు ప్రింటర్ బహూకరణ

తిరుమలగిరి, డిసెంబర్ 1 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2006-07 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు పేరం కుమార్, శీల మల్లేశ్ శుక్రవారం పాఠశాలకు ప్రింటర్‌ను బహూకరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దామెర శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.